నిజామాబాద్ | కామారెడ్డి
వార్త

## బస్సులో ప్రయాణించి ఆర్టీసీనీ ఆదరించండి

### డిపో మేనేజర్ సదాశివ్



**బాన్సువాడ, డిసెంబర్ 3, ప్రభాతవార్త**

బాన్సువాడ నుండి శబరిమలయ్య యాత్రకు వెళ్లే భక్తులకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు అద్దెకి ఇవ్వబడునని శనివారం బాన్సువాడ ఆర్టీసీ డిపో మేనేజర్ సదాశివ్ ఓ ప్రకటనల తెలిపారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ బస్సు బుక్ చేసుకున్న వారికి 10 శాతం రాయితీ కల్పిస్తామన్నారు. శబరిమలలో దర్శనం కూడా ఆర్టీసీ వారిచే చేయించబడును అన్నారు ఆర్టీసీ బస్సులను శబరిమల యాత్రకు బుక్ చేసుకొని మధ్య మధ్యలో వివిధ పుణ్యక్షేత్రాలు దర్శనం చేసుకోవచ్చని తెలిపారు. సీట్లకు అదనంగా ఇద్దరు వంట మనుషులు ఇద్దరు మణికంఠలు ఒక గురుస్వామి ఉచితంగా ప్రయాణం చేయడానికి అవకాశం ఉందని అన్నారు వివాహాలకు శుభకార్యాలకు ఆర్టీసీ బస్సులు అద్దెకిస్తామని తెలియజేశారు ప్రయాణి కులందరూ ఆర్టీసీలో ప్రయాణించి ఆర్టీసీని ఆదరించగలరని తెలియజేశారు బాన్సువాడ డిపో మేనేజర్ సదాశివ్ 9959226020 అసిస్టెంట్ మేనేజర్ లింగమూర్తి 7382851280 తెలియచేశారు.

## ఆయిల్ ఫామ్ పంట సాగుపై అవగాహన



**బాల్కొండ, ప్రభాతవార్త**

బాల్కొండ మండలంలో వన్నెల్ బి గ్రామంలో ఆయిల్ ఫామ్ పంట సాగు గురించి రైతులకు అవగాహన సధస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భీంగల్ ఏడిఏ మల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగు గురించి రైతులకు ఇచ్చి రాయితీని సద్వినియోగం చేసుకోవాలని తెలపడం జరిగింది. నాలుగు సంవత్సరాల వరకు ఆయిల్ ఫామ్ సాగు మరియు అంతర పంటల సాగు నిర్వహణ ఖర్చు కొరకు ఎకరానికి 4000 రూపాయలు ఇవ్వబడును అంతర పంట సాగు డ్రిప్ సేద్యం ద్వారా నీరు అందించుటకు ఎస్సీ ఎస్టీ రైతులకు 100% బీసీలకు 90% ఓసీలకు 80% రాయితీ ఇవ్వబడును ఉపాధి హామీ పథకం ద్వారా గుంతలు ఉచితంగా తీయబడును ఈ పంట సాగు 10 నుండి 12 టన్నులు దిగుబడి వస్తుంది అని తెలిపినారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగులపల్లి భూదేవి కిషన్, పిఎసిఎస్ చైర్మన్ నాగులపల్లి సూరజ్ రెడ్డి,ఏడిఏ మల్లయ్య, ఏఈఓ నిహారిక, కృష్ణవేణి ఎంపిఓ ఏపిఓ గ్రామ కార్యదర్శి వీఆర్ఏ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి హరీష్ రావుకు నిరసన సెగ

### అడ్డుకున్న బీజేవైఎం

### ఎమ్మెల్యే షిండే రాజీనామాకు డిమాండ్

**నిజామాబాద్ ప్రతినిధి – ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో శనివారం పర్యటించిన మంత్రి హరీష్ రావుకు నిరసన సెగ తగిలింది. బిజెపి పిట్లం మండల శాఖ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు నిరసనకు దిగారు. రాష్ట్ర ప్రభుత్వమిచ్చిన హామీలను నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. హామీలు మరచి, శంకుస్థాపనలకు పరిమితం కావడం సిగ్గుచేటని మండిపడ్డారు. ప్రజలను మభ్యపెడుతున్న అధికార టిఆర్ఎస్ పార్టీకి, నాయకులకు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. జుక్కల్ నియోజకవర్గానికి వంద పడకల ఆసుపత్రి, ప్రతి మండల కేంద్రంలో డిగ్రీ, జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జుక్కల్ నియోజకవర్గంలోని బస్టాండ్ల పరిస్థితి దరిద్రంగా తయారైందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే రాజీనామా చేయాలని, హరీష్ రావు పర్యటన రద్దు చేసుకోవాలని ఆందోళనకు దిగారు. మంత్రి హరీష్ రావు గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు నిరసనకారులను అదుపులోకి తీసుకున్నారు.

## పెద్దమ్మతల్లి ఉత్సవాలు



**సిరికొండ,ప్రభాతవార్త**

మండలంలోని మైలారం గ్రామంలో గల పెద్దమ్మ తల్లి ఉత్సవాలను శనివారం ఘనంగా ప్రారంభించారు. ముందుగా ఈ ఉత్సవాలలో గ్రామ ముదిరాజులు అధికంగా పాల్గొన్నారు. శనివారం హెూమం కార్య క్రమాన్ని నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. రానున్న రోజులలో ప్రజలు సుఖ శాంతులతో వర్ధిల్లాలని భక్తులు పెద్దమ్మతల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మైలారం గ్రామం ముదిరాజులు రామకృష్ణ, సుమన్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ధరణితో అవినీతి అంతం

- తెలుసుకొనోళ్లు మూర్ఖులు
- త్వరలో రెవెన్యూ సదస్సులు
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు

**నిజామాబాద్ ప్రతినిధి – ప్రభాతవార్త**

రెవెన్యూ శాఖలో సమూల మార్పులు తెచ్చి, భూసమస్యల పరిష్కారానికి కారణమైన ధరణి పోర్టల్ పై అవగాహనలేమి మూర్ఖులు ఇష్టారీతిగా మాట్లాడుతున్నారని, వాటిని పాటించుకోవాల్సిన అవసరం లేదని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు మండిపడ్డారు. కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలో శనివారం ఆయన పర్యటించారు. డోంగ్లి మండల కేంద్రాన్ని ప్రారంభించి, బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. రూపాయి లంచం లేకుండా పట్టా పాస్ పుస్తకాలు ఇంటికి వస్తున్నాయని, ఇదంతా ముఖ్యమంత్రి కేసీఆర్ ఘనతేనని పొగిడారు. త్వరలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, గ్రామల్లోని రెవెన్యూ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ధరణితో భూకబ్జాలు, అవినీతి అంతం అయ్యాయని వివరించారు. రెవెన్యూ పాలనలో పారదర్శకత పెరిగి, వేగవంతమైన సేవలు ప్రజలకు అందుతున్నాయని పేర్కొన్నారు. డోంగ్లి మండల కార్యాలయాన్ని ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు. డోంగ్లి మండల ఏర్పాటు ఎన్నోఏళ్ల కలని, ఆ కలను నిజం చేసింది సీఎం కేసీఆర్ మాత్రమేనని చెప్పారు. కొత్త జిల్లాలు, మండలాలు, పంచాయతీల ఏర్పాటుతో పరిపాలన సౌలభ్యం పెరిగిందని తెలిపారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు 466 మండలాలు ఉంటే, స్వరాష్ట్రం వచ్చాక అవి 612కు పెరిగాయన్నారు. టిడిపి పోయి, కాంగ్రెస్ వచ్చినా సాగు, మంచినీళ్ళ బాధలు పోలేదని, టిఆర్ఎస్ వచ్చాకే సాగు, మంచినీళ్ళ, బాధలు పోయాయన్నారు. మిషన్ భగీరథతో ప్రతి ఇంటికి మంచినీళ్లు ఇచ్చి, దేశానికి ఆదర్శంగా నిలిచామన్నారు. మన ఆదర్శంతో హర్ గర్ జల్ పేరిట దేశం మొత్తం అమలు చేస్తున్నారని చెప్పారు.మిషన్ కాకతీయతో చెరువులు బాగు చేసుకున్నమన్నారు. మిషన్ కాకతీయ పథకాన్ని కాపీ కొట్టి, అమృత్ సరోవర్ అంటున్నారని కేంద్రాన్ని ఎద్దేవా చేశారు. రైతు బంధు కాపీ కొట్టి, కిసాన్ సమ్మన్ యోజన అంటున్నారని తెలిపారు. దరఖాస్తు, దస్త్రం లేకుండానే రైతుబంధు పైసలు అకౌంట్లలో పడుతున్నాయని, దీంతో రైతుల పాలిట కేసీఆర్ రైతు బంధు అయ్యారన్నారు. అనర్హులకు రైతుబంధు ఇస్తూ ఇస్తున్నామని విమర్శలు చేయడంలో అర్థం లేదని, 98 శాతం మంది 5 ఎకరాల లోపు భూమి ఉన్నావారేనని స్పష్టం చేశారు. 0.5 శాతం మంది మాత్రమే 20 ఎకరాల కంటే ఎక్కవ ఉన్నారని లెక్కలు తెలిపారు. పోరుగునున్న నాందేడ్ జిల్లా సర్పంచులు,



వాళ్ళను తెలంగాణలో కలపాలని మంత్రి ఐకే రెడ్డికి వినతి పత్రం అందజేశారని గుర్తు చేశారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంట్ దేశంలో ఎక్కడ ఇవ్వడం లేదన్నారు.డబుల్ ఇంజిన్ ట్రబుల్ ఇంజిన్ అని, కేసీఆర్ పాలన శ్రీరామ రక్షని తెలిపారు. ఏడాదికి రూ 2కోట్ల ఉద్యోగాలు, నల్లధనం రికవరీ చేస్తామన్న కేంద్ర పెద్దలు అవి ఎప్పుడు వెనక్కి తేస్తారో చెప్పాలని సవాల్ విసిరారు. టీఆర్ఎస్ రాకముందు, జుక్కల్‌కు ఆటోలు కూడా రాలేదని, ఇప్పుడు నాలుగు వైపులా రోడ్లు రావడంతో రవాణా పెరగడం చూస్తున్నమన్నారు. విద్యుత్ సంస్కరణలు అమలు చేసి, మోటార్లకు మీటర్లు పెడితే రూ.30వేల కోట్లు ఇస్తామని మభ్య పెట్టిన రైతుల పక్షపాతి కేసీఆర్ నిర్భయంగా తిరస్కరించరని చెప్పారు. నా గొంతులో ప్రాణం ఉండగా, మీటర్లు పెట్టబోమని అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ ప్రకటించారని గుర్తు చేశారు. కరోనా సమయంలో ఆర్థికంగా ఇబ్బంది ఏర్పడితే, రైతులు ఇబ్బంది పడొద్దని, రైతులకు నిర్విరామ కరెంట్ ఇచ్చారని చెప్పారు. వడ్లు కొనమంటే, నూకలు బుక్కమన్న ఢిల్లీ పెద్దలను ఢీ కొట్టిన కేసీఅర్ వెంట జనమంతా ఉండాలన్నారు. కొర్రీలతో వేల కోట్ల రూపాయలను కేంద్రం ఆపిన, తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఆగలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశానికి రోల్ మెడల్ అయ్యిందన్నారు. 960 డాక్టర్ల ఉద్యోగాల భర్తీ ఈ వారంలో చేయబోతున్నట్టు చెప్పారు. మంత్రి హరీష్ రావు వెంట ఎమ్మెల్యే హనుమంత్ షిండే టీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు అధికారులు ఉన్నారు.

## ఆయిల్ ఫామ్ పంట సాగుపై అవగాహన



**ముప్కాల్ ప్రభాతవార్త**

ముప్కాల్ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో వ్యవసాయ మరియు పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగు పైన అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయిల్ పామ్ పంట సాగు వల్ల ప్రభుత్వం అందిస్తున్న రాయితీ మరియు ఆయిల్ పామ్ దిగుబడి, ఆయిల్ పామ్ సాగు లో ఇతర పంటలతో పోల్చితే వచ్చే లాభలు గురించి రైతులకి వివరించడం జరిగింది. కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్, సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్, గ్రామ రైతు బందు సమితి అధ్యక్షులు ప్రతాప్, ఏఈఓ సంధ్య, ఏపీవో అనిల్, సెక్రటరీ విజయ్ కుమార్ రైతులు పాల్గొన్నరు.ఆయిల్ పామ్ సాగు కు అందించు రాయితిలు మొక్కల కోసం దరఖాస్తు చేసుకునే రైతులు పైన తెలిపిన జిరాక్స్ పత్రాలు మరియు డిడి లను సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి ఏ ఈ ఓ ని గాని పంచాయతీ కార్యదర్శి లేదా ఫీల్డ్ అసిస్టెంట్ ని సంప్రదించగలరు.

## దివ్యాంగులకు సన్మానం



**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

శనివారం రోజు మున్సిపల్ కార్యాలయంలో జాతీయ దివ్యాంగుల సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందికి దిలీప్ మరియు సుమకి ఘనంగా మున్సిపల్ చైర్మన్ పండిత్ వినిత పవన్ ఆధ్వర్యంలో, మున్సిపల్ అధికారులతో సిబ్బందితో సన్మానించుకోవడం జరిగింది. అదేవిధంగా వారికి నిరుత్సాహ పడకుండా మనస్థాపనికి గురికాకుండా ప్రతి దాంట్లో రాణించాలని ప్రతి దాంట్లో ముందుండాలని తెలపడం జరిగింది. మా నుండి ఎల్లప్పుడూ సహాయ సహకారాలను అందిస్తామని తెలపడం జరిగింది. ఈ సందర్భంగా పండిత్ వినీత పవన్ మాట్లాడుతూ ఆర్మూర్ మున్సిపల్ ఆఫీసులో పని చేస్తున్నటువంటి సిబ్బందికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటామని జాతీయ దివాంగుల రోజు సందర్భంగా తెలియజేశారు.

## భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు



**బోధన్, డిసెంబర్03 ప్రభాతవార్త :**

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం పుస్కరించుకుని శనివారం బోధన్ పట్టణంలోని భవిత కేంద్రంలో వేడు కలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా బోధన్ ఎంపీడీవో మధుకర్, రాజేశ్వర శర్మ హాజరయ్యారు. దివ్యాంగుల కు ప్రభుత్వం కల్పిస్తున్న సేవల గురించి వివరించి, వాటిని వినియోగించు కోవాలని ఎంపిడివో మధుకర్ సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన పిల్లలకు బహు మతులను ప్రధానం చేశారు. వేడుకలకు విచ్చేసిన పిల్లలకు, వారి తల్లిదండ్రులకు భోజన వసతి తో పాటు, రవాణా బత్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్పి లు లక్ష్మణ్ , నరేందర్, పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆదర్శం నస్రుల్లాబాద్ పల్లె ప్రకృతివనం

**నస్రుల్లాబాద్ డిసెంబర్ 3 (ప్రభాతవార్త)**

నస్రుల్లాబాద్ మండలంలోని నస్రుల్లాబాద్ గ్రామం. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేసింది. గ్రామస్తులకు సేద తీరుతున్న గ్రామస్తులు పట్టణంలో మాదిరి పార్కులు ఉండాలి నస్రుల్లాబాద్ గ్రామ సర్పంచ్ అరిగే సాయిలు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసిన పల్లె ప్రగతి వనం మండలంలోని ఆదర్శంగా నిలుస్తుంది నిత్యం పరివేక్షిస్తున్నాం పల్లె ప్రగతి వనంలో నాటిన మొక్కలను నిత్యం పరివేక్షిస్తుంది కంటికి రెప్పల కాపాడుకోవడం అవి ఎత్తుగా పెరిగిన మొక్కలను నీడని ఇస్తుంది. పల్లె పకృతి వనంలో ఏర్పాటు చేసిన బెంచీలు. సేద తీరుతున్న ప్రజలు పక్కన రామాలయం దేవాలయం ఉంది. గ్రామ పంచాయతీ పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేశారు. ఒకప్పుడు పల్లెలంటే సరైన రోడ్లు సదుపాయాలు లేక వెనుకబడిపోయాయి. ప్రస్తుతం స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా కృషితో పల్లె ప్రకృతి వనం




ఏర్పాట్లు చేశారు .రహదారి ప్రయాణికులకు గ్రామస్తులకు. యువకులకు విశ్రాంతికి ఆకర్షణగా ఉన్నట్టు గ్రామస్తులు తెలిపారు.

## రెడ్డి వృద్ధాశ్రమ సంఘ భవన నిర్మాణానికి విరాళం



**బిక్కనూర్, ప్రభాతవార్త:**

మండల రెడ్డి వృద్ధాశ్రమ సంఘ నిర్మాణానికి మాజీ డిసిసిబి చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి శనివారం 11 వేల రూపాయల విరాళాన్ని మండల రెడ్డి సంక్షేమ సంఘ అధ్యక్షుడు నాగన్నగారి నరేందర్ రెడ్డి కి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించే రెడ్డి వృద్ధాశ్రమ సంఘ కమిటీకి తన వంతుగా ఆర్థిక సహాయం చేసిన ఎడ్ల రాజిరెడ్డిని నరేందర్ రెడ్డి అభినందించారు.

## మల్లన్న స్వామి దేవాలయంలో మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణం



**ఎర్గట్ల ప్రభాతవార్త డిసెంబర్ 03 :**

మండల కేంద్రంలోని మల్లన్న స్వామి దేవాలయానికి భక్తుల సౌకర్యం కోసం నీటి వసతి 10,000/- పదివేల రూపాయల ఖర్చు తో మిని ట్యాంక్ నిర్మించిన పోత్కూరి మహేష్ ఈ సందర్భంగా యాదవ సంఘ సభ్యులు పోత్కూరి మహేష్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్దం చిన్నారెడ్డి, జక్కుల గణేష్, మల్లన్న స్వామి భక్తులు, యాదవ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఎడపల్లిలో ప్రపంచ దివ్యంగుల దినోత్సవం

**ఎడపల్లి, ప్రభాతవార్త**

ప్రత్యేక అవసరాలు గల పిల్లలు మనో ధైర్యం కలిగి ఉండాలని తెలంగాణ ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తుందని వాటిని సద్వినియం చేసుకోవాలని డా. విజయ్ భాస్కర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని భవిత లో ప్రపంచ దివ్యంగుల దినోత్సవం లో పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం పెన్షన్, భవిత పాఠశాల లో ఉన్న పిల్లలకు తప్పనిసరిగా ఫిజియోథెరపీ చేయిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి తెలుగు మీడియం ఉన్నత , ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సాయిలు, దత్తాత్రి,భవిత పాఠశాల ఇన్చార్జి రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మందుల పంపిణీ

**ఎర్గట్ల ప్రభాతవార్త :**

మండలంలోని దొంచందా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బిపి, షుగర్ వ్యాది ఉన్నవారికి తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత మందుల (ఎన్‌సిడి) కిట్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాంపూర్ సొసైటీ చైర్మన్ పెద్ద కాపుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిపి,షుగర్ వ్యాది ఉన్న వారికి ఉచితంగా మందుల కిట్ పంపిణి చేయడం జరుగుతుంది. ఎంతోమంది పేద వారికి లబ్ధి చేకురుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గద్దె రాధా గంగారం, ఆశ వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.



## బిజెపి నాయకుల ముందస్తు అరెస్టులు

**బాన్సువాడ డిసెంబర్ 3 ప్రభాతావార్త**

తెలంగాణ మంత్రి హరీష్‌రావు పర్యటనతో శనివారం బాన్సువాడ డివిజన్లో పోలీసులు బిజెపి నాయకులను అరెస్టుల చేశారు. జూకల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ప్రారం భించేందుకు విచ్చేస్తున్న ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు రాకతో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బిజెపి నాయకులను అరెస్టుకు పూనుకున్నట్లు తెలుస్తోంది మంత్రి పర్యటనకు బిజెపి నాయకులు అరెస్టు చేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు .ఇదేవిధంగా బాన్సువాడ ,బీర్కూర్ నసురుల్లాబాద్, బిచ్కుంద ,మద్నూర్ ,పెద్ద గొడవగల్ ,పిట్లం నిజాంసాగర్, జూకల్ ,మండల కేంద్రాల్లో బిజెపి నాయకుల ను హౌస్ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో బాన్సువాడలో కోణాల గంగారెడ్డి నస్రల్లాబాద్ మండల కేంద్రంలో హనుమాన్ యాదవ్ తదితరులు ఉన్నారు.



## ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన

**నందిపేట, ప్రభాతవార్త:**

నందిపేట మండలం సిద్దాపూర్ గ్రామంలో శనివారం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యమనికి ముఖ్య అతిథి గా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాయుడు తిరుమల ప్రసాద్ హాజరయ్యి మాట్లాడుతూ.రైతు లకి ఆయిల్ ఫామ్ సాగు ఆయిల్ ఫామ్ యొక్క ప్రాముఖ్యత మరియు ఆయిల్ ఫామ్ సాగుకి అనువైన నెలల గురించి ఆయిల్ ఫామ్ సాగులో మొదటి నాలుగు సంవత్సరాలు చేయవలసిన పనులు పోషక పదార్థాల లోపాలు ఎరువుల మోతాదు మరియు పంట దిగుబడి గురించి రైతులకు అవగాహన కల్పించారు మరియు రైతులు పెద్ద ఎత్తున ఆయిల్ ఫామ్ సాగు మొగ్గు చూపాలని కోరారు మరియు ఆయిల్ ఫామ్ సాగుకి ఉద్యానవన శాఖ అందించు రాయితీలు ఎకరానికి ఎన్ని మొక్కలు నాటాలి అనేది మరియు పంట నిర్వహణ ఖర్చులు ఎకరానికి 4200 రూపాయలు నేరుగా రైతు ఖాతాలో జమ చేయబడును అని ఎస్సీ ఎస్టీ రైతులకు డ్రిప్పు సబ్సిడీ మరియు 5 ఎకరాల లోపు వారికి 90% మరియు 5 ఎకరాల పైబడిన వారికి 80 శాతం సబ్సిడీ ప్రభుత్వం అందించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండలవ్యవసాయఅధికారి, హార్టికల్చర్ ఆఫీసర్ ఎంపిఓ,ఏఈఓ, సర్పంచ్, ఉపసర్పంచ్, పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్

**బిక్కనూర్, ప్రభాతవార్త:**

మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన మాజీ పట్వారి దేవేందర్ రెడ్డి మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ శనివారం దేవేందర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన మృతికి గల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వ విప్ వెంట ఎంపీపీ గాల్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ నరసింహారెడ్డి, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సాయి రెడ్డి, గ్రామ సర్పంచ్ కోక స్వామి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి కళోత్సవ క్లాసికల్ తబల పోటీలకు శివదత్తు ఎంపిక

**నందిపేట, ప్రభాతవార్త**



నందిపేట మండలం దత్తాపూర్ గ్రామానికి చెందిన శ్రీరామోజీ రమేష్ సంధ్యల కుమా రుడు శివదత్తు నిజామాబాద్‌లోని రామకృష్ణ విద్యా నికేథన్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు శివ దత్తు వల్ల నాన్న గ్రామంలో ఎక్కడ భజన కార్య క్రమాలు జరిగిన తబల వాయించడం పాటలు పాడటం చేసేవారు నాన్నను చూసి స్ఫూర్తి పొందిన శివదత్తు నాన్నతో పాటు భజన కార్యక్రమలకి వెళ్లడం తబల వాయించడం చేసేవాడు. తబల వాయించడంలో శివదత్తుకి ఉన్న ముక్కునని గమ నించిన తల్లితండ్రులు కున్నారుడిని ప్రోత్సహిస్తూ తబల గురువు యోగేష్ జోషి వద్ద తగిన శిక్షణా ఇప్పిస్తున్నారు. తల్లిదండ్రులు ప్రోత్సహాన్ని అంది పుచ్చుకున్న శివదత్తు అనేక మండల జిల్లా స్థాయి క్లాసికాల్ తబల విభాగంలో అనేక బహు మతులు పొందాడు. సమగ్ర శిక్ష నిజామాబాద్ ఆధ్వర్యంలో జరిగిన పోటీలలో క్లాసికల్ తబల విభా గంలో జిల్లా స్థాయిలో మొదటి బహుమతి సాధించి,ఈ నెల 7వ తేదీన శిల్పకల వేదికలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరి గింది. ఈ సందర్భంగా శివదత్తు మాట్లా డుతూ తన యొక్క తల్లిదండ్రులు గురువు యోగేష్ జోషి యొక్క ప్రోత్సహంతో రాష్ట్ర స్థాయి వరకు వెళ్లడం జరిగిందని గురువు గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా దత్తాపూర్ గ్రామం నుండి రాష్ట్ర స్థాయి వరకు వెళ్లిన శివదత్తుకి శు భాకాంక్షలు తెలిపారు.

## మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**డిచ్‌పల్లి, ప్రభాతవార్త**



ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి (తెలంగాణ యూనివర్సిటీ) జీవియం విఠల్ మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రర్ విద్యావర్ధిని గారితో భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరించడం జరి గిందన్నారు. ఈనెల 5వ తారీఖున భారతీయ విద్యార్థి మోర్చా మూడవ రాష్ట్ర మహాసభలు హైదరాబాద్ కేంద్రంగా సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతు న్నాయన్నారు మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, భగత్ సింగ్ తదితర మహనీయుల ఆలోచన వేదికగా విద్యార్థి, ప్రజా సమస్యల పైన కేంద్ర , రాష్ట్రంలో అనేక ఉద్యమాలు చేస్తుందన్నారు ఈ సభలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలు ప్రజా వ్యతిరేక విధానాలు చర్చిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని వారి డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అన్నారు. విద్యను ప్రైవేటైజేషన్ వ్యతిరేకించాలని ప్రభుత్వ యూనివర్సిటీ కాపాడాలని అన్నారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఇంచార్జ్ అర్బస్ ఖాన్ నాయకులు రమణ, దినేష్, రాజేందర్, ప్రసాద్ ,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఫ్‌టియూ స్వర్ణోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ

**డిచ్‌పల్లి, ప్రభాతవార్త, 03 డిసెంబర్**



,డిసెంబర్ 10న జరిగే తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (%×ఖీుఖ% )50 వ స్వర్ణోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ సంద ర్భంగా జిల్లా నాయకులు కిషన్ మాట్లాడుతూ, యూనియన్ 1972 డిసెంబర్ 10న ఏర్పడింది యూనియన్ ఏర్పడినాటికి బీడి పరిశ్రమలు పరిస్థితులు దారుణంగా ఉన్నాయి బీడీలు చుట్టే కార్మికులకు ముడి సరుకు ఇచ్చే దానిలో బీడీ యజమాన్యం దోపిడీ తీవ్రంగా ఉండేది, బీడీలు చుట్టే మహిళా కార్మికులు నిరక్షరాస్యతను, అమాయకత్వని, అనైక్యతను, ఆసరా చేసుకొని విపరీతంగా దోపిడీ చేసేవారు ఈ కార్మికులకు నాసిరకమైన తునికాకు ఇచ్చి గుల్లకట్ట తీసుకొని దారం తక్కువ ఇచ్చి రోజు వారి రోజువారి బీడీలు రాసేవారు, వీటన్నిటిని గమనించిన ఆనాటి, ప్యాకింగ్ చేసే కార్మికుల 30 మంది కార్మికులతో ఏర్పడిన యూనియన్ నేడు లక్షలాది కార్మికులతో ముందంజలో ఉండి కార్మికుల సమస్యల మీద నిరంతరం పోరాడుతూ వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండి పనిచేస్తున్న ఏకైక యూనియన్ తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ అని అన్నారు ఈ కార్యక్రమంలో %×ఖీుఖ% జిల్లా నాయకులు మురళి నాయకులు ఇంతియాజ్ ధరంపురి నరహరి జాకీర్ రమేష్ మల్లేష్ ప్రవీణ్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణోత్సవ సభలకు బీడీ కార్మికులు అధిక సంఖ్యలో తరలిరండి

**ఎడపల్లి, ప్రభాతవార్త**

ఈనెల 10వ తేదీన నిజామాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు) స్వర్ణోత్సవ సభలను నిర్వహించడం జరుగుతుందని దానికి బీడీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బి.మల్లేష్ పిలుపునిచ్చారు. శనివరం ఎడపల్లి మండల కేంద్రంలో బీడీ కార్మికులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూనియన్ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి అవుతున్న సంద ర్భంగా నిజమాబాద్ జిల్లా కేంద్రంలో సర్వోత్సవ సభలను పెద్ద ఎత్తున నిర్వపి 'స్తున్నామని, ఇప్పటివరకు యూనియన్ చేసిన పోరాటాలను, సాధించిన విజయాలను, బీడీ యజమాన్యాలు కార్మికులకు చేసిన దోపిడీలకు అన్యాయాలకు వ్యతిరేకంగా కార్మికులందరినీ సంఘటిత పరిచి చేసిన పోరాటాలను, అట్లాగే మినీ సిగరెట్ల కు వ్యతిరేకంగా, పుర్రె, ఎముకల గుర్తులకు వ్యతిరేకంగా, తప్పుడు బాల బీడీ కార్మికుల సర్వేకు వ్యతిరేకంగా చేసిన పోరాటాలను వివరించడం జరుగుతుందని, ప్రస్తుతం నేటి పాలకులు కార్మికులకు ఇచ్చిన హామీల సాధనకై మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీడీ కార్మికులకు నష్టపరిచే విధానాలకు వ్యతిరేకంగా కర్తవ్యాలను రూపొందించుకోవడం జరుగుతుందని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సభలను విజయ వంతం చేయాలని బి. మల్లేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీడీ కమిషన్ దారుల సంఘం నాయకులు రాము మరియు బీడీ కార్మికులు పాల్గొన్నారు.

# బిజెపివి నిరాధార ఆరోపణలు

## నిలదీస్తున్నామనే ఈడి, సీబీఐ దాడులు

## జెడ్పీ ఛైర్మన్ దాదన్నగారి విఠల్ రావు

**నిజామాబాద్ సిటీ -ప్రభాతవార్త:**



బిజెపి నిరాధారమైన ఆరోపణలు చేస్తోందని, ఎమ్మెల్సీ కవితపై అర్థరహిత ఆరోపణలు చేస్తే సహించ బోమని నిజామాబాద్ జెడ్పీ ఛైర్మన్ దాదన్నగారి విఠల్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలో జడ్పి ఛైర్మెన్ విఠల్ రావు శనివారం విలేఖరులతో మాట్లాడుతూ ఉద్యమ నాయకురాలు కవితపై తప్పుడు ఆరోపణలు చేస్తే, ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు. సిబిఐ కవితకు ఇచ్చింది కేవలం వివరణ నోటీసులు మాత్రమేనని, అవగా హనలేమితో బిజెపి నేతలు దుష్ప్ర చారం చేయడం సరికాదన్నారు. ఎమ్మెల్సీ కవిత సిబిఐకి సహకరిస్తానని చెప్పారని, ఎమ్మెల్యేల కొను గోలులో బిజెపి సిట్ ముందుకు ఎందుకు రాలేకపోతుందని ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీతో కేసీఆర్, కేంద్రంలో ప్రకంపనాలు సృష్టిస్తున్నారని, దీంతో మతి భ్రమించిన బిజెపి నేతలు అవాస్తమైన ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. కేంద్ర పెద్దలు చేస్తున్న అవినీతిని బట్టబయలు చేస్తున్నామని, అందుకే ఇలాంటి తప్పుడు నోటీసులు పంపిస్తున్నారన్నారు. ఏ రాష్ట్రంలో ఎన్నికలు వచ్చిన ముందుగా సిబిఐని తర్వాత మోదీ పంపించడం సర్వసాధారణమనే విషయం ప్రజలకు తెలుసన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కెసిఆర్ కుటుంబం చేసిన త్యాగం వల్లే ఈరోజు బండి సంజయ్ బిజెపి పార్టీ అధ్యక్షుడు అయ్యాడని గుర్తు చేశారు. ఇప్పటికైనా బీజేపీ నేతలు తీరు మార్చుకోకుంటే రాష్ట్రం అగ్నిగుండంగా మారడం ఖాయమని హెచ్చరించారు. కార్యక్రమంలో నుడా ఛైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ ల ఫోరం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, తెలంగాణ శంకర్, నీలం రెడ్డి, మనోహర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

**నందిపేట, ప్రభాతవార్త :**



నందిపేట్ పట్టణంలో గల పాతూర్ మాదిగ కులస్తులు ఆర్మూర్ ఎమ్మెల్యే, పీయూసి ఛైర్మన్ జీవన్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ పార్టీ లోకి దాదాపు 50 మంది సభ్యులుచేరడం జరిగింది. వీరికి ఎంఎల్ఏ జీవన్ రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించారు ఈ సంద ర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి తెలంగాణ ప్రభుత్వా లక్ష్యం అని పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు ఇస్తామని తెలిపారు ఈ సందర్భంగా మాదిగ కుల సభ్యులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు అలాగే ఆర్మూర్ ఎమ్మెల్యే నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై వారు పార్టీలోకి రావడం జరిగింది అని నియోజకవర్గం లో ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన తక్షణమే స్పందించే నాయకుడు జీవన్ రెడ్డి అని తెలిపారు ఈ కార్యక్రమంలో నందిపేట్ మండల జడ్పిటిసి ఎర్రం యమునా ముత్యం. ఉప సర్పంచ్ కొత్తూరు భరత్. ఎంపీటీసీ ఎర్రం మురళి. టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎర్రం కొత్తూరు భాస్కర్ పాల్గొనడం జరిగింది.

## ఆయిల్ కల్టివేషన్ మీద గ్రామ సభలు

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**



శనివారం రోజు అగ్రికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ మాట్లాడుతున్నాను కలెక్టర్ గారి ఆదేశాలనుసారం ఈరోజు నుండి నాలుగు రోజులు వివిధ గ్రామాల్లో ఆయిల్ కల్టివేషన్ మీద గ్రామ సభలు నిర్వహించడం జరు గుతుంది. అందులో భాగంగా ఆలూరు గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది ఈ గ్రామ సభలో ఎంపీడీవో గారు అగ్రికల్చర్ ఆఫీసర్ అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ఏపీవో ఏపీఎం టిఏలు మరియు సర్పంచ్ పిఎసిఎస్ ఛైర్మన్ రైతులు ఆలు రైతులు అందరూ పాల్గొనడం జరిగింది. ఇందులో భాగంగా కలెక్టర్ గారి ఆదేశాలనుసారం ఏరియా ఎక్స్పాన్షన్ కింద ఆయిల్ ఫామ్ సాగు చేసేటువంటి రైతులకి మోటివేట్ చేసి వాళ్ల ద్వారా ఒక నలుగురు రైతులతోని తొమ్మిది డీడీలు కలెక్ట్ చేయడం జరిగింది తొమ్మిది ఎకరాలకి ఇలా సోమవారం రోజు ఫిబ్రవరిలో మంగళవారం రోజు బుధవారం రోజు మాచర్లలో మరియు గురువారం రోజు చేపల్లో ఈ గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుంది ఇందులో భాగంగా అగ్రికల్చర్ ఆఫీసర్ అయిన నేను మరియు ఎంపీడీవో గారు సర్పంచ్ గారు ఏపీ ఓ గారు రైతుల ఉద్దేశించి దీని సాగు వివరాలు దీంట్లో ఉండే లాభాలు వివరించడం జరిగింది.

## ఓటరు నమోదు కార్యక్రమం

**గాంధారి, ప్రభాతవార్త**



గాంధారి మండల కేంద్రంలో ఓటరు ప్రత్యేక నమోదు కార్యక్రమం నిర్వ హించడం జరిగింది. ఇందులో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్ కార్డు నమోదు చేసు కోవాలని కోరారు. ఓటర్ కార్డులో ఏమైన మార్పులు ఉంటే చేసుకోవాలని తెలి పారు. ఇందులో భాగంగా అదనపు కలెక్టర్ చంద్రమోహన్, తహసిల్దార్ ఎన్ గోవర్ధన్, డిప్యూటీ తాసిల్దార్ రవీందర్, ఆర్ఐ నరసింహారెడ్డి, గాంధారి గ్రామ సర్పంచ్ సంజీవ్ యాదవ్ , ఎంపీటీసీలు, గ్రామంలో యువత ఓటు హక్కును వినియోగించుకొని, ఫామ్ సిక్స్, నీ దరఖాస్తు చేసుకోవాలని ఓటరు మహనీయులకు తెలియజేయడమైనది.

## ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

ఆర్మూర్ మండలం ఫతెపూర్ గ్రామం లో విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు 120 మంది సభ్యుల డబుల్ బెడ్ రూం ప్లాట్ లో మిగిలిన భూమిని శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయానికి భూమి మరియు ఆలయ నిర్మాణానికి గ్రామ సర్పంచ్ శ్రీమతి కొత్తపల్లి లక్ష్మి లింబాద్రి గార్లు మరియు ఎంపీటీసీ కొక్కుల హన్మండ్లు గార్లు గ్రామ తెరాస అధ్యక్షులు వజ్రం రెడ్డి గార్లు, గ్రామ తెరాస నాయకులు మరియు వి డి సి సభ్యులు గ్రామస్థుల ఆధ్వర్యంలో పియుసి ఛైర్మన్ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి తెరాస నిజామాబాద్ అధ్యక్షులు, భూమి మరియు ఆలయ నిర్మాణానికి 500000 రూ నిధులు మంజూరు చేసారు. దీనికి గ్రామ విశ్వబ్రాహ్మనులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. మా గ్రామమును అన్ని విధాలుగా అభివృద్ధి పథంలోకి తీసుకు వచ్చినటువంటి ఎమ్మెల్యే జీవన్ రెడ్డి గారికి మా గ్రామస్తుల తరపున వారికి రుణపడి ఉన్నామని వీడిసి పెద్దలు ఎమ్మెల్యేను అభినందించారు.

## ఆయిల్ ఫామ్ పంటలపై రైతులు దృష్టి సారించాలి

### జిల్లా వ్యవసాయధికారి తిరుమల ప్రసాద్

**మాక్లూర్, ప్రభాతవార్త**



మాక్లూర్ రైతులు ఆయిల్ ఫామ్ సాగు పంటలపై మొగ్గుచూపితే అధిక లాభాలు పొందవచ్చునని జిల్లా వ్యవ సాయ అధికారి రాయిడు తిరుమల ప్రసాద్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో రైతులకు ఆయిల్ ఫామ్ పంటలపై అవగహన సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా మాక్లూర్ మండల వ్యవసాయధికారిని పద్మ మాట్లాడుతూ రైతులు లాభ దాయకంగా ఉన్న ఆయిల్ ఫామ్ సాగు పంటలపై అవగాహన కల్పించారు. రైతు ఒక్క ఎకరాకు వెయ్యి రూపాయల డిడిని కట్టినట్లయితే 50 మొక్కలు సబ్సిడీపై డ్రిప్ సిస్టమ్ పరికరాలు సప్లై చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ఏఈ వోలు రైతులకు పంటల సాగు సస్యరక్షణ చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించి ఆయిల్ ఫామ్ పంటలను రైతులు పండించేలా ప్రోత్సహిస్తూనరాన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అశోక్ కుమార్, స్థానిక ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, ఎంపీవో శ్రీనివాస్, గ్రామా స్థాయి అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ పంట సాగుతో రైతులకు అధిక ఆదాయం

**బోధన్, డిసెంబర్03 ప్రభాతవార్త :**



ఆయిల్ పామ్ పంట సాగుతో రైతులు అధిక ఆదాయం గడించవచ్చని బోధన్ మండల వ్యవసాయ అధికారి సంతోష్ పేర్కొన్నారు. శనివారం బోధన్ మండలం పెగ్గడాపల్లి గ్రామంలోని రైతు వేదిక కార్యా లయంలో జిల్లా కలెక్టర్ ఆదే శాల మేరకు మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ పంట సాగుపై సమావేశం నిర్వహించారు. నేటి నుండి ఎనిమిదవ తేదీ వరకు గ్రామపంచాయతీల వారీగా ఉద్యానవన, వ్యవసాయ, పంచాయతీరాజ్ ఉపాధి హామీ శాఖలు సంయుక్తంగా సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని వ్యవసాయ అధికారి సంతోష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నేడు ఆయిల్ పామ్ పంట సాగుపై క్లస్టర్ స్థాయి అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఆయిల్ పామ్ పంట సాగుతో రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని అన్నారు. ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆయిల్ పామ్ పంట సాగుకు రాయితీ కల్పిస్తుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మండల పరిషత్ అధికారి మధుకర్, సొసైటీ ఛైర్మన్ రాజారెడ్డి, గ్రామ సర్పంచ్ శంకర్, ఆయా గ్రామాల సర్పంచ్లు, ఏఈవో సరోజ, సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగులు అన్ని రంగాలలో ముందుకు రావాలి

### నందిపేట్ తహశీల్దార్ అనిల్ కుమార్

**నందిపేట, ప్రభాతవార్త:**



ప్రపంచ వికలాంగుల దినోత్సవములో భాగంగా నందిపేట్ మండల కేంద్రం లోని భవిత కేంద్రంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవమును శని వారం గణంగా నిర్వహించరు. ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి తహసీల్దార్ అనిల్ కుమార్ మాట్లాడుతూ వికలాంగులు అన్ని రంగాలలో ముందుకు రావాలని కోరారు, వికలాంగుల పిల్లలపై తల్లి దండ్రులు శ్రద్ధ చూపాలని సూచించరు. మండల అభివృద్ధి అధికారి నాగావర్ధాన్ మాట్లాడుతు దివ్యాంగులు ఎటువంటి నిరుత్సాహానికి గురికకుడదని , మనోధైర్యంతో ఉండాలని, వారి పట్ల ఎటువంటి వివక్ష చూపరాదని తెలిపారు. మండల విద్యశాఖధికారి పి . శ్రీనివాస్ రెడ్డి ప్రసంగిస్తూ బడి ఈడు దివ్యంగుల విద్యార్తులను వారి తల్లిదండ్రులు భవిత కేంద్రానికి పంపుతూ, కేంద్రం యొక్క సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. అంతకు ముందు భవిత కేంద్రంలోని వికలాంగుల విద్యార్థులందరికీ మ్యూజికల్ ఛైర్, రన్నింగ్ మరియు త్రో బాల్ మెదలగు ఆటల పోటీలు నిర్వహించి వీటిలో గెలుపొందిన విద్యార్థులందరికీ బహుమతి ప్రదానం . విద్యార్థులందరికీ బస్ పాస్ లను పంపిణీ చేసారు ఈ కార్యక్రమంలో , యం.పి.టి.సి శ్రీకాంత్, కొండూర్ సర్పంచ్ ప్రభాకర్ , జిల్లా పి.ఆర్.టి.యు అధ్యక్షుడు పి.మోహన్ రెడ్డి గ, మండల పి.ఆర్.టి.యు మండల అధ్యక్షుడు కిషన్ , రిసోర్స్ పర్సన్స్ నాగేష్ గౌడ్, సంతోష్ కుమార్ మరియు వివిధ గ్రామాల దివ్యాంగ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## పాఠశాలకు కంప్యూటర్లను అందజేసిన పూర్వ విద్యార్థి

**మెండోరా ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 9 కంప్యూటర్లను అమ్మ జ్ఞాపకార్థం అందజేసిన పూర్వ విద్యార్థి అలిశెట్టి లక్ష్మీనారాయణ న్యాయ వాది. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ నేను ఈ పాఠశాలలో 4వ తర గతి వరకు చదువుకున్నాను అని అన్నారు. పిల్లలకు మెరుగైన విద్య అంది ంచాలని, సాంస్కృతికపరమైన కలలు విద్యార్థులలో మెరుగు చెందేలా ఉపాధ్యాయులు పిల్లలపై దృష్టి సారించాలని అన్నారు. అనంతరం ప్రధా నోపాధ్యాయురాలు, ఎస్ఎంసి సభ్యులు దాతను,ఎంఈఓను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆరాధన ఎంఈఓ బట్టు రాజేశ్వర్ ఉప సర్పంచ్ యం రాజారెడ్డి ,కె ముత్యంరెడ్డి ఎస్ఎంసి ఛైర్మన్ గుర్రం మహేశ్వర్ వీడిసి సభ్యులు మరియు ఉపాధ్యాయులు జి. గంగాధర్, పి. దాస్, ఏ. దేవన్న, సిహెచ్ వివేకవర్ధన్, కే చక్రపాణి, యు ఉమామహేశ్వరి,పి.ఈ.టి. పింజ సురేందర్, కంప్యూటర్ ఉపాధ్యాయులు బి.రవీందర్ గౌడ్, భూమన్న, సి.ఆర్.పి. బాలరాజ్ లు పాల్గొన్నారు.

## పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**



ఎస్సీ వర్గీకరణకు చట్ట భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 19 ఢిల్లీలో జరిగే చలో ఢిల్లీ మాదిగల లొల్లిని జయప్రదం చేయాలని జిల్లా ఇంచార్జ్ సల్లూరి శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు గుడారం మోహన్ జిల్లా అధికార ప్రతినిధి పొన్నాల సంజీవయ్య ఆర్మూర్ నియోజకవర్గం ఇంచార్జ్ బచ్చుపల్లి దేవయ్య కోరారు బిజెపి పార్టీ ఎస్సీ వర్గీకరణ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో చేస్తానని హామీ ఇచ్చి పట్టించుకోకపోవడం చాలా విచారకరమని వారు తెలిపారు డిసెంబర్ 6 నుండి జరిగే పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని వారు డిమాండ్ చేశారు చలో ఢిల్లీ కరపత్రాలను కమల కాలనీ ఎస్సీ కమిటీ హాల్ లో ఆవిష్కరించారు వారిలో కే రాములు పోచన్న పోశెట్టి మల్లయ్య స్వరూప స్వప్న సరోజ చిలుక శంకర్ పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు

**సిరికొండ, ప్రభాతవార్త 03**



మండలంలోని పెద్దవాల్గోట్ గ్రామ పంచాయతీ ఆవరణలో శనివారం రోజు గ్రామ సర్పంచ్ అధ్యక్షతన ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ కార్యక్రమాకి మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ... ఒక ఎకరానికి 50 ఆయిల్ ఫామ్ మొక్కలు పెట్టాలని, ఒక్కో మొక్క పూర్తి ధర 193 అయితే రాయితీ పోను రైతు ఒక మొక్కకి 20 రూపాయలు చెల్లించాలని, అలా ఒక ఎకరానికి మొత్తం వెయ్యి రూపాయల డీడీతీసి సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారికి ఇవ్వవలేనని తెలిపారు. మరియు డ్రిప్ కి ఎస్సీ, ఎస్టీలకు నూరు శాతం రాయితీ,బీసీ,ఓసీ లకి 90శాతం రాయితీ వర్తిస్తుందని, అందరూ రైతులు కూడా జీఎస్టీ మాత్రం కట్టుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఆయిల్ ఫామ్ పంట సాగు వివరాలు మరియు వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఆయిల్ పామ్ పంట వేసుకున్నట్లయితే అధిక దిగుబడులు సాధించవచ్చు అని, మరియు రైతులకు అధిక లాభాలు ఉన్నాయని తెలిపారు. కావున రైతులందరూ కూడా ఆయిల్ ఫామ్ పంటపై మక్కువ చూయించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ గంగాదాస్,సిరికొండ పిఏసీఎస్ ఛైర్మన్ గంగారెడ్డి , ఎంపిడిఓ లక్ష్మి ప్రసాద్ , ఉపాధి హామీ ఏపీవో పోషెట్టి , ఐకేపీ సిసి నర్సయ్య, గ్రామ సెక్రెటరీ గంగాధర్, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్, ఏఈఓ లు శ్రీకాంత్, సతీష్, రోచన, శివాని, మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ నిధుల వివరాలు ఇవ్వాలని బిజెపి వినతి పత్రం



**భిక్కనూర్, ప్రభాతవార్త:**

మండలంలోని బస్వాపుర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్య దర్శికి దయాకర్ రెడ్డికి భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుండి జూన్ 30వ తేదీ 2022 వరకు సమాచార హక్కు చట్టం ప్రకారంగా గ్రామ పంచాయతీకి వివిధ ఫైనాన్స్ కమిషన్ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి వచ్చిన నిధులు, చేసిన అభివృద్ధి పనుల వివరాలను, అభివృద్ధి పనులకు చేసిన ఖర్చు వివరాలను అందజేయాలని సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డిగారి రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు చినోళ్ల శంకర్, కోశాధికారి జైపాల్ రెడ్డి, యువ మోర్చా కార్యదర్శి రాజేందర్ , నాయకులు నరేందర్ రెడ్డి, సాయి రెడ్డి, నారాయణరెడ్డి,అమృత్ రెడ్డి, అజయ్, భాను, ప్రవీణ్, శ్రీకాంత్,లింగారెడ్డి పాల్గొన్నారు.

# ఓటరు నమోదులో పొరపాట్లు లేకుండా చూసుకోవాలి

## జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి





**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**

ఓటర్ల నమోదులో పొరపాట్లకు ఆస్కారం లేకుండా పక్కాగా జాబితా రూపొందేలా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి బూత్ స్థాయి అధికారులకు సూచించారు. ఓటరు నమోదు ప్రత్యేక కార్యక్రమం కొనసాగుతున్న నేపథ్యంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చిత్రామిశ్రాతో కలిసి కలెక్టర్ శనివారం నిజామాబాద్ నగరంలోని కోటగల్లి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ఖలీల్ వాడి లోని ఎస్ ఎస్ ఆర్ డిగ్రీ కాలేజీల్లో కొనసాగుతున్న పోలింగ్ బూత్ లను సందర్శించారు. పోలింగ్ బూత్ వద్ద బీ.ఎల్. ఓ లు నిర్వర్తిస్తున్న విధులను పరిశీలించారు. కొత్త ఓటర్ల నమోదు, జాబితాలో మార్పులు-చేర్పులు, మరణించిన వారి పేర్లను జాబితా నుండి తొలగించడం కోసం అనుసరిస్తున్న పద్ధతుల గురించి వివరాలను అడిగి తెలుసుకుని రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఏ ఒక్క ఓటరు పేరు సైతం తప్పిపోకుండా అర్హులందరిని జాబితాలో చేర్చాలని కలెక్టర్ సూచించారు. ఇతర ప్రదేశాలకు వలస వెళ్లిన ఓటర్లను గరుడ యాప్ సహాయంతో ఫోన్ ద్వారా సంప్రదించాలని అన్నారు. వలస వెళ్లిన వారు కొత్త ప్రదేశంలో ఓటరుగా పేరు నమోదు చేసుకుంటే, ఆ వివరాలను సేకరించి ప్రత్యేక రిజిస్టర్ లో నమోదు చేసిన తరువాతే స్థానిక ఓటరు జాబితా నుంచి పేరు తొలగించాలని కలెక్టర్ సూచించారు. ఓటరు కార్డుతో ఆధార్ అనుసంధానంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. పోలింగ్ కేంద్రాలకే పరిమితం కాకుండా ఇంటింటికి తిరుగుతూ, 2023 జనవరి 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న వారందరి పేర్లను తప్పనిసరిగా ఓటర్ల జాబితాలో చేర్చాలని, కళాశాలలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. కొత్త ఓటర్ల నమోదు, మార్పులు చేర్పులు చేయడానికి వచ్చిన దరఖాస్తుల్లో నమూనా ఫారాలను అనుసరిస్తూ పక్కాగా ఓటరు జాబితా రూపొందేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఎలాంటి తప్పిదాలకు తావు కల్పించినా, ఎన్నికల సంఘం చేపట్టే చర్యలకు బాధ్యులవుతారని అన్నారు. కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# దివ్యాంగుల డిమాండ్లను పరిష్కరించాలి

**-సీఎం ప్రపంచ దివ్యంగుల దినోత్సవంలో పాల్గొనాలి - విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు**





**కామారెడ్డి ప్రభాతవార్త, డిసెంబర్ 3**

విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం వెడుకలను నిర్వహించారు. దివ్యాంగుల పూర్తి సంక్షేమ పెండింగ్ డిమాండ్ల అమలు కోసం న నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చిప్ప దుర్గాప్రసాద్ మాట్లాడుతూ శనివారం జిల్లా కెంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం వెడుకలు నిర్వహించి కెక్ కట్ చేసి, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేసారు. దివ్యాంగులతో ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర రావు పాల్గోనాలనీ, రాష్ట్రం ఎర్పాడిననుండి ఇప్పటి వరకు పాల్గోనలేదనే ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా అన్ని రాజకీయ పార్టీలు వారి పార్టీల ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వ హించాలని కోరారు. దివ్యాంగుల పెన్షన్ 10 వెల రూ॥లు పెంచాలి. దివ్యాంగుల సంక్షేమ శాఖ ముందులాగే స్వతంత్రంగా పని చేస్తున్నట్టు (ఐసిడిఎస్ నుండి తొలగిస్తూ) ఈనెల 2వ తేదిన తాత్కాలిక జీవో జారీ చేయడం జరిగిందని, సంబంధిత అధికారి, మంత్రి ద్వారా ప్రకటన చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. దివ్యాంగుల బంధు అమలు చేయాలి, దివ్యాంగులకు జీవిత భీమా ప్రభుత్వమే చేయాలి, ఉచిత రావాణా సౌకర్యం కల్పించాలి, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వసతి గృహాలు ఏర్పాటు చేయాలి, విద్య వైద్యం పై చిత్త శుద్ధితో అధిక ప్రాధాన్యత కల్పించేందుకు కృషి చేయాలి, దివ్యాంగుల 250 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయాలని, అంత్యోదయ రేషన్ కార్డులు ఇవ్వాలని, బ్యాక్ లాగ్ ఉద్యోగాలు భర్తీ చేయాలని, పూర్తి 30 డిమాండ్ల లక్ష్య సాధనకై దివ్యాంగులం పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కమిటీ చేర్మెన్ పంగ ఈశ్వర్, వైస్ చైర్మన్ నితిశ్ రెడ్డి, డైరెక్టర్ గాడి నర్సింలు, జిల్లా అధ్యక్షుడు పురె బాల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు రంగ్యానాయక్, స్వామి, మల్లయ్య, సిద్దిరాములు పాల్గొన్నారు.

# ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితే విజయం మీ సొంతం

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**

దివ్యాంగులు ఏ రంగంలోనూ ఎవరికి తీసిపోరని, ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితే ప్రతి ఒక్కరూ అనుకున్న లక్ష్యాలను సాధించి విజయాలను సొంతం చేసుకోగలుగుతారని కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఉద్బోధించారు. జిల్లా మహిళా శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విట్టల్ రావు, నగర మేయర్ దండు నీతూ కిరణ్, కలెక్టర్ సి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా రంగాల్లో దివ్యాంగులు ప్రదర్శిస్తున్న ప్రతిభా పాటవాలను గుర్తు చేస్తూ వారిని కొనియాడారు. విద్యారంగం తో పాటు క్రీడలు, ఉద్యోగాలు, వ్యాపారాలు ఇలా ఏ రంగంలో చూసినా దివ్యాంగులు సమాజంలోని సామాన్యులకు ఎంతమాత్రం తీసిపోకుండా తమ నైపుణ్యాన్ని చాటుకుంటున్నారని, పైపెచ్చు కొంతమంది మరింత ముందంజలో ఉంటున్నారని ప్రశంసించారు. ఇదే స్ఫూర్తిని కనబరుస్తూ, మరింత ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని, తద్వారా అనేక అద్భుతాలు ఆవిష్కరించాలని ఆకాంక్షించారు. శారీరక లోపం విజయ సాధనకు ఎంతమాత్రం అడ్డంకి కాదని, ఆత్మ విశ్వాసాన్ని ఆయుధంగా మల్చుకోవాలని పిలుపునిచ్చారు. గుండెనిండా ధైర్యం కలిగి ఉంటే ఎంతటి కష్టాన్నైనా అలవోకగా ఎదుర్కోవచ్చని అన్నారు. అనేక రంగాల్లో దివ్యాంగులకు ప్రభుత్వం ప్రత్యేక వసతులు కల్పిస్తూ అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోందన్నారు. ప్రభుత్వ తోడ్పాటును అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. సంక్షేమ పథకాలు, ఉద్యోగ నియామకాల్లో దివ్యాంగులకు సముచిత ప్రాధాన్యత దక్కేలా కృషి చేస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు. వచ్చే నెల జనవరిలో పంపిణీ చేయనున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన దివ్యాంగులకు వారి కోటాను అనుసరిస్తూ తప్పనిసరిగా కేటాయించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దళిత బంధు పథకంలోనూ దివ్యాంగులకు కోటాను అమలయ్యేలా చూస్తామన్నారు. ఆయా శాఖల్లో ఖాళీల భర్తీ కోసం చేపట్టే ఉద్యోగ నియామకాల్లోనూ దివ్యాంగులకు అవకాశం కల్పించేందుకు బ్యాక్ లాగ్ పోస్టులను గుర్తిస్తూ నోటిఫికేషన్ జారీ చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ మేరకు ప్రభుత్వం నుండి కూడా స్పష్టత లభించిందని తెలిపారు. ప్రీమెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ లలో ఇప్పటికే దివ్యాంగులకు ప్రాధాన్యత ఇస్తున్నామని, వారి సమస్యలు దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. ఏ విషయంలోనూ దివ్యాంగులు ఎంత మాత్రం అధైర్య పడవద్దని, ప్రభుత్వ యంత్రాంగం వారికి వెన్నుదన్నుగా ఉంటుందని కలెక్టర్ భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన దివ్యాంగులకు శాలువాలతో సత్కరించి ప్రశంస పత్రాలు బహూకరించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆలపించిన గేయాలు ఆహుతులను అలరింపజేశాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు సూదం లక్ష్మి, డీఆర్డీఓ చందర్, డీడబ్ల్యూఓ సుధారాణి, దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు స్వచ్ఛంద సంస్థల బాధ్యులు పెద్ద సంఖ్యలో దివ్యాంగులు పాల్గొన్నారు.

# ఏకాగ్రతతో ప్రయతిస్తే విజయం మీదే

## ఆయేషా ఫాతిమా



**బోధన్,డిసెంబర్03 ప్రభాతవార్త :**

ఏకాగ్రతతో ప్రయత్నిస్తే విజయం సాధించడం తధ్యమని ఆయేషా ఫాతిమా పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని శక్కర్ నగర్ ఆట మైదానంలో బోధన్ ఎమ్మెల్యే షకీల్ అమెర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలీస్ ఉద్యోగార్దుల దేహదారుడ్య శిక్షణ శిబిరాన్ని ఆర్డీవో రాజేశ్వర్ తో కలిసి ఆయేషా ఫాతిమా జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయేషా ఫాతిమా మాట్లాడుతూ పోలీస్ ఇన్స్పెక్టర్, కానిస్టేబుల్ ఉద్యోగార్థులు ఎమ్మెల్యే షకీల్ అమెర్ ఆధ్వర్యంలో అందిస్తున్న శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని, ఏకాగ్రతతో శిక్షణ పొంది ఉద్యోగం సాధించాలన్నారు. ఈ సందర్భంగా పోటీలలో పాల్గొన్న అభ్యర్థులతో పాటు ఆయేషా ఫాతిమా పాల్గొని ప్రోత్సాహాన్ని అందించారు. దేహదారుడ్య పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు అభినందించి మెడల్స్ ను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్ పర్సన్ రజితా యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ సోహైల్, ఎంపీపీ బుద్దె సావిత్రి, మార్కెట్ కమిటీ చైర్మన్ విఆర్.దేశాయ్, డీసీసీబీ డైరెక్టర్ గంగారెడ్డి, రైతు బంధు మాజీ కోఆర్డినేటర్ బుద్దె రాజేశ్వర్, తెరాస పట్టణ, మండల అధ్యక్షులు రవీందర్ యాదవ్, నర్సన్న, పట్టణ, రూరల్ సిఐ లు ప్రేమ్ కుమార్, శ్రీనివాస్ రాజు తదితరులు పాల్గొన్నారు.




# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి



**బోధన్,నవంబర్03 ప్రభాతవార్త :**

బోధన్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే సతీమణి అయేషా ఫాతిమా చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. నిరు పేదలు ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందేందుకు వీలుగా, వారి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంది పడకుండా ఆదుకోవాలని ఎమ్మెల్యే షకీల్ అమెర్ ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు చేయించడం జరిగిందని ఆయేషా ఫాతిమా పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంజూరైన చెక్కులను గ్రామ సర్పంచ్ చింతం నాగయ్య కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ రజిత యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విఆర్ దేశాయ్, మండల మాజీ రైతు బంధు కోఆర్డినేటర్ బుద్దె రాజేశ్వర్, తెరాస బోధన్ మండల అధ్యక్షుడు నర్సయ్య, ఏఎంసి వైస్ చైర్మన్ షకీల్, ఎడపల్లి మండల తెరాస అధ్యక్షుడు శ్రీరామ్, ముత్యన్న, మజర్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

# నందిపేటలో కాసోజు శ్రీకాంత చారి వర్ధంతి



**నందిపేట ప్రభాతవార్త:**

శనివారం నందిపేట మండల కేంద్రం లో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మలిదశ ఉద్యమకారుడు కాసోజు శ్రీకాంతాచారి యొక్క వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ నాయకులు మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో ప్రాణాలు అర్పించి ఉద్యమానికి ఊపిరి పోసిన వ్యక్తి శ్రీకాంత్ చారి అని తన బలిదానంతో ఉద్యమ అగ్గి రాజేసిన అమరుడు కాసోజు శ్రీకాంతాచారి అని శ్రీకాం తాచారి యొక్క త్యాగం తెలంగాణ సమాజం మరువదని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాము శ్రీనివాస్ బ్రహ్మయ్య శ్రీకాంత్ వినోద్,నవీన్ పాల్గొన్నారు.

# కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

**బిబిపేట్ ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ, ఇన్సూరెన్స్ కార్డులను గ్రామ అధ్యక్షుడు కొమ్మిడి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షుడు మాట్లాడుతూ మాజీ మంత్రి మహ్మద్ షబ్బీర్ అలీ ఆదేశాలమేరకు శనివారం ఇస్సానగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ, ఇన్సూరెన్స్ కార్డులను పంపిణీ చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పల కారు పాడుకుంటుందని సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పొట్టయ్య ,తిరుపతి రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు నర్సరెడ్డి ,మల్లారెడ్డి, రాజయ్య, లింగం పాల్గొన్నారు.

# నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

**కామారెడ్డి ప్రభాతవార్త, డిసెంబర్ 3,**

కేజీబీవీ టీచర్ల, టిపిటిఎఫ్ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం అని టిపిటిఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కె. రమణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కేజీబీవీ ల్లో పనిచేస్తున్న టీచర్ల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం టిపిటిఎఫ్ మూడుదశల పోరాటం లో భాగంగా, శనివారం (3-12-2022) హైదరాబాద్ లోని డీఎస్ఈ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించడానికి వెళ్లిన వందలాది మంది కేజీబీవీ టీచర్లను, టిపిటిఎఫ్ రాష్ట్ర కమిటీ ,జిల్లా కమిటీల నాయకులను విచక్షణా రహితంగా చెదరగొట్టి,మహిళలు అని కూడా చూడకుండా అక్రమంగా అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళుతెరిచి కేజీబీవీ ల్లో పనిచేస్తున్న టీచర్లను రెగ్యులర్ చేయాలని, అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని,పని గంటల వెట్టిచాకిరి రద్దుచేయాలని, సమాన పనికి,సమాన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామనే ప్రకటనలో పేర్కొన్నారు.

# రైతులకు తాటిపత్రిల పంపిణీ



**మెండోరా ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో ఐసిఐసిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం రైతులకు తాటిపత్రిల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఎఫ్ ఉదయ్ మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా జరిగే కార్యక్రమాల గురించి అవగాహన కల్పించారు. ఐసిఐసిఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతుల్లో పాల్గొన్న వారికి తాటి పత్రిల అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు, ఐసిఐసిఐ ఫౌండేషన్ సభ్యుడు సూరజ్ లు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు సన్మానం

**గాంధారి, ప్రభాతవార్త**

గాంధారి గ్రామంలోని ఉపాధి హామీ హ్యాండీక్యాప్డ్ కోటా, కింద ఎక్కువ రోజులు ఉపాధి హామీ ఎక్కువ రోజులు పనిచేసినందుకు దాసి గంగాధర్, అనే వ్యక్తికి సన్మానం చేయడం జరిగింది. ఇందులో డిఆర్డిఓ సాయన్న, అడిషనల్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే. మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# స్వర్ణకారుల సమస్యలపై ఆర్డీవోకు వినతిపత్రం



**బోధన్, డిసెంబర్03 ప్రభాతవార్త :**

బోధన్ పట్టణ స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో శనివారం బోధన్ ఆర్డీవో రాజేశ్వర్కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర రాజధానికి పాకిన కార్పొరేట్ జ్యూవెల్లరీ షాపులు నేడు పల్లెలకు పాకడంతో స్థానిక స్వర్ణ కారులకు ఉపాధి లేక వీధిన పడి, ఆర్థికంగా ఇబ్బందులు ఎదురై ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని వాపోయారు. ఆత్మహత్య చేసుకున్న కుటుం బాలకు తెలంగాణ ప్రభుత్వం సహాయం అందించాలని పట్టణ అధ్యక్షుడు అశోక్ చారి పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి స్వర్ణకారులకు ఉపాధి కల్పించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకారుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ

**బిక్కనూర్, ప్రభాతవార్త:**

మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన దేవేందర్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందినా విషయం తెలుసుకొని శుక్రవారం టీపిసిసి రాష్ట్ర కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిప్పాపూర్ పట్వారిగా పనిచేసిన దేవేందర్ రెడ్డి మృతి చెందడం బాధాకరమన్నారు. పట్వారిగా ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్ ఉన్నారు.

# టూరిజానికి ల్యాండ్ మార్క్ గుండ్ల చెరువు

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

శుక్రవారం రోజు ఆర్మూర్ ఎమ్మెల్యే పర్యటించారు దానిలో భాగంగా టూరిజం లో ఆర్మూర్ పట్టణానికి ల్యాండ్ మార్క్ అవుతుందని భావిస్తున్న గుండ్ల చెరువును ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గుండ్ల చెరువులో ఏర్పాటు చేసిన బోటింగును పరిశీలించారు బోర్డులో ప్రయాణము చేసి అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. 365 రోజులు నీటితో కళకళలాడే గుండ్ల చెరువు మధ్యలో ఐలాండ్ నిర్మాణం, బోటింగ్ కు వచ్చే పర్యాటకులకు మంచినీటి వసతి బ్రేక్ ఫాస్ట్ సౌకర్యాలు కల్పించడంతో పాటు ఒక వసతిగృహం నిర్మించాలని జీవన్ రెడ్డి అధికారులకు సూచించారు.

# ఎన్‌సిడి కిట్ల అందజేత

**ఎడపల్లి, ప్రభాతవార్త**

ఎడపల్లి మండల కేంద్రము లోని ప్రాథమిక ఆరోగ్య ఆసుపత్రి లో ఎన్ సిడి కిట్లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సుదర్శన్, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు రజిత లు అందజేశారు. వచ్చే వారం రోజులుగా బి.పి.షుగర్ తదితర వ్యాధులపై ఇంటింటా సర్వే జరుగుతుందని ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వైద్య అధికార, సిబ్బంది గోవర్దన్, మదుసుధన్, రాములు,భారతి, విజయ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి సీనియర్ వాలీబాల్ పోటీల్లో బి.యన్ ఫౌండేషన్ క్రీడాకారుల ప్రతిభ

**గాంధారి, ప్రభాతవార్త**

రాష్ట్ర స్థాయి సీనియర్ పురుషుల, వాలీబాల్ పోటీలో బామన్ నాయక్ ,స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణా పొందుతున్న సురేష్, భానుకిరణ్ గౌడ్ ,లు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించి రాష్ట్ర స్తాయి పోటీల్లో తృతీయ స్థానం, సాధించిన జట్టులో వీరు అద్భుతంగా రానించినట్లు ఫౌండేషన్ ఛైర్మెన్ సురేందర్, అధ్యక్షురాలు సేవంతా రాథోడ్ లు, ఒక ప్రకటనల్లో తెలిపారు. ఈనెల 27నుండి 30వరకూ రాష్ట్ర స్తాయి పోటీలు కరీంనగర్ జిల్లా, వేములవాడ లో జరిగి నట్లు ఫౌండేషన్ ప్రధానకార్యదర్శి వాలీబాల్ కోచ్ లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు, వీరితో పాటు మహిళల విభాగంలో సోనియా, జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించింది. రాష్ట్ర స్థాయిలో రాణించిన క్రీడాకారులకు ఎం ఎల్ ఏ జాజాల సురేందర్, జెడ్పీటీసీ శంకర్ నాయక్, యంపిపీ రాధ బలరాం, కామారెడ్డి జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు, సహకార సంఘం ఛైర్మెన్ సాయికుమార్, వైస్ యాంపిపి భజన్ లాల్ ,గాంధారి సర్పంచ్ సంజీవ్ యాదవ్, ప్రత్యేకంగా అభిందించారు.

# విఆర్ఎల సంఘం నూతన అధ్యక్షుని ఎన్నిక

**సిరికొండ,ప్రభాతవార్త**

సిరికొండ మండల వీఆర్ఎల సంఘం నూతన అధ్యక్షునిగా బందెల గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా నీరడి ప్రశాంత్, ఉపా ధ్యక్షునిగా రాసబోయిన శ్రీనివాస్, కోశాధికారిగా పిట్ల గంగాధర్, జైంట్ సెక్రెటరీగా ఇమ్మడి సునిల్, ముఖ్య సలహా దారుణిగా తలారి గంగాధర్లను ఎన్నుకున్నట్లు గౌరవ అధ్యక్షుడు తిరుపతి తెలి పాడు. ఈ సందర్బంగా విఆర్ఎల సంఘం నూతన అధ్యక్షుడుగా ఎన్నికైన గంగాధర్ మాట్లాడుతు రెవెన్యు వ్యవస్థకు మరియు గ్రామ సమస్యల విషయంలో కీలక పాత్ర పోషించేది గ్రామ సహాయకు ( విఆర్ఎ ) లని అయన అన్నాడు. విఆర్ఎలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అయన స్పష్టం చేశాడు. ఈ సమావేశంలో నిజామాబాదు జిల్లా విఆర్ఎల సంఘం అధ్యక్షుడు గైని దయసాగర్, ఉపాధ్యక్షుడు పవర్ సాయన్న, ప్రధాన కార్యదర్శి వేముల సాయన్న, నిజామాబాదు డివిజన్ అధ్యక్షుడు చెలిమేల రామన్న,ఉపాధ్యక్షుడు గంగాధర్,ప్రధాన కార్యదర్శి గుర్రం సంతోష్,కోశాధికారి బియ్యం సాయినాథ్ సిరికొండ మండల విఆర్ఎలు పాల్గొన్నారు.

# బాధితులను పరామర్శించిన మంత్రి వేముల

**ఎర్గట్ల ప్రభాతవార్త :**

మండలంలోని దొంచందా గ్రామంలో ఒక శుభకార్యక్రమానికి హాజరై దుర దృష్ట వశాత్తు సుమారు 30 మందికి పైగా గ్రామ ప్రజలు అస్వస్థకు గురి కావడం జరిగింది. వారు అందరూ ఆర్మూర్ ఆశ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స కొరకు అడ్మిట్ కావడం జరిగింది. శుక్రవారం వారిని కలిసి పరామర్శించిన మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచి ట్రీట్మెంట్ అందించాలని హాస్పిటల్ వైద్య సిబ్బందికి కోరిన మంత్రి అస్వస్థకు గురైన బాధితులు త్వరగా కోలుకోవాలని అన్నారు.